# సమాజంలో ప్రతీ మహిళను గౌరవించాలి

మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో ఆన్ లైన్ కౌన్సెలింగ్






2లో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 23, మార్చి 2024






# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో): పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈశ్వరమాదారం, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరికసింగారం మండల ప్రాథమిక పాఠశాల, జుజ్జులరావుపేట మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

2లో...



# నేడు మోడీ చేతిలో అప్రజాస్వామిక దేశంగా భారత దేశం

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ ఎదురుగా నరేంద్ర మోడీ చిత్ర పటాలకు నిప్పంటించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దగ్గర పడుతున్న సమయం లో నరేంద్ర మోడీ ఓటమి భయంతో ప్రజాస్వామ్య వ్యవస్థలను అడ్డుపెట్టుకొని మూడోసారి అధికారం లోకి రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ ను సీజ్ చేస్తూ...

2వ పేజీలో...




# కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఓటమికి నాంది!

## రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష రాజకీయ నాయకులు

ఖమ్మం,(సూర్య బ్యూరో): ఆమ్ఆద్మీపార్టీ జాతీయ అధ్యక్షుడు, డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు మోదీ ఓటమికి నాంది గా వివిధ పక్షాల రాజకీయ నేతలు ధ్వజం ఎత్తారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఆప్ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఇండియా కూటమి, వివిధ రాజకీయ పక్షాల నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టును నిరశించారు.

2వ పేజీలో...

# తృణ ధాన్యాలు ఉద్యాన పంటలు పండించే రైతులను ప్రోత్సహించాలి

## తుమ్మల యుగంధర్



ఖమ్మం (సూర్య బ్యూరో): తృణధాన్యాలు, నూనె గింజలు, ఉద్యాన పంటలను పండించే రైతులను ప్రోత్సాహించాలని ఢిల్లీలోని భారత ప్రభుత్వ హార్టికల్చర్ కమిషనర్ శ్రీ ప్రబత్ కుమార్, ఆయిల్ సీడ్స్ కమిషనర్ శ్రీ అజిత్ కుమార్ సహు లను తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ కలిసి విజ్ఞప్తి చేశారు.

2వ పేజీలో...




# నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 13ద్విచక్ర వాహనాలుపై కేసులు నమోదు

## ట్రాఫిక్ ఏసీపీ

# సమాజంలో ప్రతీ మహిళను గౌరవించాలి

### మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో ఆన్ లైన్ కౌన్సెలింగ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** సమాజంలో ప్రతి మహిళను గౌరవించాలని రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (షీటీమ్) ఆధ్వర్యంలో సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను వివిధ పద్ధతుల్లో వేధించిన బాధ్యులను గుర్తించి, వారికి రాష్ట్ర మహిళా భద్రత విభాగం ప్రధాన కార్యాలయం (షీ టీమ్స్) నుంచి ఆన్ లైన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా పాల్గొని బాధ్యులతో కొన్ని ప్రయోగాత్మక విధానాలను అవలంబిస్తూ తప్పును తెలుసుకొని వారిలో మార్పు వచ్చేలా చేశారు.మార్పు మీ నుండే మొదలుకావాలని హితవు పలికారు.తప్పిదాలు చేసిన బాధ్యుల్లో మార్పు తీసుకొచ్చే ఉద్దేశంతో ఈ ఆన్ లైన్ కౌన్సెలింగ్‌ను చేపట్టామని తెలిపారు. బాధ్యులు ఒకటి గుర్తెరగాలని మీరు చేసిన తప్పిదాలే రేపు మీ కుటుంబంలోని మహిళలకు కూడా జరిగే అవకాశం ఉంటుందని గ్రహించాలన్నారు. బాధ్యులందరు ఇక మీదట జాగ్రత్తగా మసలుకోవాలని సూచించారు. బాధ్యుల తల్లిదండ్రులు కూడా ఈ కౌన్సెలింగ్‌లో పలు సూచనలు చేశారు. పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, బాధ్యుల్లో మార్పునకు కొన్ని సూత్రాలు ఈసందర్భంగా చెప్పారు.కార్యక్రమంలో ఖమ్మం నుండి సిఐ అంజలి, షీటీమ్ బృందం పాల్గొన్నారు.

# నేడు మోడీ చేతిలో అప్రజాస్వామిక దేశంగా భారత దేశం

### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

మొదటి పేజీ తరువాయి




ఆ బ్యాంక్ అకౌంట్ లో గల 135 కోట్లను ఇన్ కమ్ టాక్స్ పేరుతో దోచేశారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం అని అన్నారు.లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు రూపాయి రూపాయి కూడబెట్టి పార్టీకి డొనేషన్ రూపంలో ఇస్తే ఆ డబ్బులు ఇన్కమ్ టాక్స్ పేరుతో నరేంద్ర మోడీ కొట్టేయడాన్ని యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇన్ కమ్ టాక్స్ ఎన్ఫోర్స్ మెంట్,ఎలక్షన్ కమీషన్ ఇటువంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలను నరేంద్ర మోడీ తన గుప్పెట్లో పెట్టుకొని ఈ దేశానికి మూడోసారి ప్రధానమంత్రి కావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు . ఈ ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం అని తెలిపారు. తక్షణమే ఫ్రీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను రిలీజ్ చేయాలని ఆ ఖాతాల నుండి తీసుకున్న 135 కోట్లను తిరిగి డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ ఖాతాలను కూడా సీజ్ చేయడం మోడీ సిగ్గుమాలిన పరిపాలనకు నిదర్శనం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరు ఉదయ్ కిరణ్ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు బొల్లం మహేష్ యాదవ్ మధిర అసెంబ్లీ అధ్యక్షులు తోమాటి నవీన్ రెడ్డి, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పమ్మి అశోక్, సత్తుపల్లి అసెంబ్లీ అధ్యక్షులు మాళోత్ హుసేన్, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ మహమ్మద్ ఫక్రుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, బెజ్జం బాలగంగాధర్, మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజీవ్ గాంధీ, బెజ్జం శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటి రమణ బత్తుల రమేష్ భూక్యా రవి, అనిల్, చింతకాని నాగార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి22 )రోడ్డుపైన నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు నమోదు చేస్తామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్ అన్నారు. శుక్రవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నింబధనలు తప్పించుకోవటానికి వాహనం నెంబర్ ప్లేట్ లేకుండా కొందరు, అస్పష్ట నెంబర్ ప్లేట్ మరి కొందరు వాహనాలను నడుపుతున్నారన్నారు.వివిధ నేరాలకు పాల్పడే వారు సైతం నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని తెలిపారు. వారికి చెక్ పెట్టేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు.ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ వేయని వాహనదారులపై 420/511 సెక్షన్లతో పాటు ఎంఈ చట్టం క్రింద కేసులునమోదు చేయనున్నట్లు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో













త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, మండల విద్యాధికారి, అధికారులు తదితరులు ఉన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఓటమికి నాంది!

మొదటి పేజీ తరువాయి

ప్రజల తరపున పనిచేసే ముఖ్యమంత్రంలను అరెస్టు చేయించి, భయోత్పాతంతో పార్లమెంటు ఎన్నికల్లో నెగ్గాలనే పాసిస్టు ఆలోచనతో మోదీ ఉన్నారని నేతలు విమర్శించారు. ఆమ్‌ఆద్మీపార్టీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆఫ్ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు తొలుత మాట్లాడుతూ 2015నుండిబిజేపి ఎన్నికల పరాబవం నుభరించలేక కేజ్రీవాల్ పట్ల మోదీ కక్షపూరితంగా వ్యావహారిస్తున్నారని సోదాహరణంగా వివరించారు.డిల్లీ లిక్కర్ కుంభకోణం మోదీ అబద్దాల ప్యాక్టరీ లో ఉత్పత్తి అయిన కట్టుకథేనని వివరించారు. కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఫాసిస్టు రూపానికి పరాకాష్టగా పేర్కొన్నారు.సుప్రింకోర్టు ఆదేశాల మేరకు ఎలెక్టోరల్ బాండ్ల ద్వారా మోదీ అవినీతి బురద బయటపడడంతో దిక్కుతోచని మోదీ దాన్ని మభ్య పెట్టేందుకు ప్రతిపక్ష నేతలపై దాడులు, అరెస్టు లు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజేపి అవినీతి ని కప్పి పెట్టుకోవడానికే, ప్రతిపక్షాల పై ఇడి, సిబిఐ,ఐ.టీ పేరుతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థ లు గా బిజెపి మలచుకొని ప్రతిపక్షాలు పై దాడులు చేస్తుందని దుయ్యబట్టారు.అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు మోదీ పిరికి రూపానికి నిదర్శనంగా పేర్కొన్నారు.పిసిసి సభ్యులు,నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మతచాందసవాది మోదీ అదికారం లోనికి మళ్ళీ వస్తే ప్రజాస్వామ్యం అనే మాటకే ఇక అర్థం ఉండదని అన్నారు.బిజేపి ఎలెక్టోరల్ బాండ్లు బయట పెట్టడం లో యస్బిఐ పై ఎవరు వత్తిడి తెస్తున్నారని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేయడం లాంటి చర్యలు చూస్తుంటే బిజెపి మోదీని ఓటమిభయం వెంటాడు తుందని ఆయన విమర్శించారు.మోదీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇండియా కూటమి గెలుపు ను ఆపలేరని అన్నారు. సిపిఐయంయల్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి గొకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ళు అదికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని సర్వనాశనం చేసింది,ప్రజలనుమోస పూరితంగా, మాయమాటలు తో మభ్య పెడుతూఅదానీలకు దోచి పెడుతూ మళ్ళీ అదికారంలోనికి రావాలని ప్రయత్నాచేస్తుందని అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును ఖండించారు.పాసిస్టు బిజేపిని ఓడించాలని ఇటీవల జరిగిన తమ జాతీయ మహాసభలు తీర్మానం చేసిన విషయం ఆయన గుర్తు చేశారు.సిపిఐ రాష్ట్ర నాయకులు జితేంద్ర రెడ్డి మాట్లాడుతూ అవినీతి లో కూరుకు పోయిన బిజెపి పార్టీ రాజ్యాంగ సంస్థలు ఇడి, సిబిఐ,ఐటీ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పై కేసులు పెట్టి వేధిస్తుంది, ప్రస్తుతం కేజ్రీవాల్ అరెస్టు ద్వారా బిజెపి పతనం అంచులు చేరుకుందని దుయ్యబట్టారు.తెలంగాణాజనసమితి నగర అధ్యక్షుడు జలగేపల్లిరవి మాట్లాడుతూపేద ప్రజల విద్యా, వైద్యం కోసం పనిచేసిన కేజ్రీవాల్ అరెస్టు అక్రమం అన్నారు.బిజేపి,మోదీ లో పెరుగుతున్న అసహనం ఓటమికి చిహ్నం గా భావించాల న్నారు.సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యస్కే ఖాశీం మాట్లాడుతూ రైతాంగ ఉద్యమాలు అణచివేసిన మోదీ నియంత స్వరూపం కేజ్రీవాల్ అరెస్టు తో పరాకాష్టకు చేరిందని ధ్వజం ఎత్తారు.సభలో ఆఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నేత తాటి వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు నేత ఝూన్సీ, సిపిఎం నాయకులు విక్రం, కాంగ్రెస్ నాయకులు గోపాల్,యంయల్ నేతలు సివై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కేజ్రీవాల్ అరెస్టు కు నిరసన తెలిపారు.–

# తృణ ధాన్యాలు ఉద్యాన పంటలు పండించే రైతులను ప్రోత్సహించాలి : తుమ్మల యుగంధర్

మొదటి పేజీ తరువాయి

కార్పొరేషన్‌లో మిగులు ఉన్న బడ్జెట్‌ను తెలంగాణ రాష్ట్రనికి ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఎక్కువగా అంతర్ పంటగా శెనగ, వేరు శెనగ, ప్రొద్దుతిరుగుడు వంటి పలురకాల పంటలను పండించేందుకు రైతులకు ప్రభుత్వం నుండీ ప్రోత్సాహకం లభించాని వివరించి మిగులు బడ్జెట్ నీ విడుదల చేయాలని కోరారు.



## టి.ఎస్. బిపాస్ విధానం ద్వారా నిర్మాణ పనులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అనుమతులు : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం, (సూర్య బ్యూరో): టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం (13) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లే-అవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, రెవిన్యూ, ఇర్రిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న 13 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు : ట్రాఫిక్ ఏసీపీ



నంబర్ ప్లేట్ లేకుండా ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఈరోజు పలు కూడళ్ళలో నెంబరు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి, కేసులు నమోదు చేసేందుకు ఖమ్మం వన్ టౌన్ , టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్,మాస్క్ లు వేస్తున్నారని తెలిపారు. కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్లను కలిగిన వాహనాలపై 420/511 మరియు %ఎఆ% చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**సిరిపురంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాలు**

**గర్భిణీలకు సామూహిక సీమంతాలు**

**సిడిపిఓ శారద శాంతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు**







మధిర :సూర్య (మేజర్ న్యూస్) : ప్రతి ఒక్కరూ పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మధిర ఐసిడిఎస్ సిడిపిఓ శారద శాంతి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు లు అన్నారు. పోషణ మాసంలో భాగంగా శుక్రవారం మధిర మండల పరిధిలోని సిరిపురం రైతు వేదికలో అంగన్వాడి సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడిపిఓ శారదా శాంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ కోసం, చిన్నారుల ఎదుగుదల కోసం, పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు, గర్భిణీలకు, చిన్నారుల తల్లులకు, చిన్నారులకు సూచించారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు స్వయంగా తయారు చేసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి తయారు చేసుకునే విధానాలను గర్భిణీలకు, బాలింతలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్యలు దరి చేరవన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతుడిగా జన్మిస్తాడన్నారు. గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో ప్రతినెల చిన్నారుల బరువులు, ఎత్తులు పర్యవేక్షించి అంగన్వాడీ కార్యకర్తలు తల్లులకు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఆరోగ్య లక్ష్మి ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు కేంద్రాలకు వచ్చి తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎంపీ డీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలింతలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించి పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాల , అన్నప్రాసనా, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ కృష్ణ శ్రీ, హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు, సూపర్వైజర్ లు శశి, షర్మిలాదేవి, మాలతి, బీజాన్ బీ, జ్యోతి, సుజాత, అన్నపూర్ణమ్మ, సరిత, టి సరిత, సుజాత, పోషణ్ అభియాన్ సిబ్బంది, ఆఫీసు స్టాఫ్, మధిర మండల స్థాయి అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు, ఏ ఎన్ ఎమ్స్ సుజాత,ఝాన్సీ, ఆశ వర్కర్స్, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర శిబిరం విజయవంతం

**350 మందికి కంటి పరీక్షలు - 125 మందికి ఆపరేషన్లు**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : శ్రీ రాజ సాయి మందిరం ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కాలేజ్ %ఐ% సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం పెనుబల్లిలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ రాజ సాయి మందిరం చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, కంటి వైద్యులు ప్రారంభించారు. సుమారు 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 125 మందికి కంటి ఆపరేషన్ అవసరముండంతో ఖమ్మం మెడికల్ కాలేజీకి మొదటి విడతలో 50 మందిని తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. సాయి అభి, డాక్టర్ కె..సాయి అభినందన్, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ మానస, డాక్టర్ సదానందం, కే. ప్రశాంత్, బి. వాసు, జి గోపి, ఎన్ సైదమ్మ, మౌనిత కుమారి, వంగ నిరంజన్ గౌడ్,ఎస్.కె చాంద్ పాషా, శ్రీను, నరసింహారావు, భీమిరెడ్డి శ్యామల, శిరీష డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి : ఖమ్మం ఆర్డిఓ గణేష్



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): రాబోయే లోక్ సభ ఎన్నికలను సందర్భంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాలని ఖమ్మం ఆర్డీవో గణేష్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని సెక్టోరల్ అధికారులు, సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఎల్ రాజు, ఏసీడీపీఓ వీరభద్రమ్మ, గిర్దావర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుడు సోమరాజు పవన్‌ను ఆశ్వీర్వదించిన మట్టా





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెనుబల్లి మండలంలో జరిగిన పలు శుభకార్యాలకు హాజరైయ్యారు. రంగరావు బంజర్ కి జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామ రావు కుమారుడు సోమరాజు పవన్ వివాహం 24 వ తేదీన విజయవాడలో జరుగునుండగా శుక్రవారం జరిగిన వేడుకకు హాజరై నూతన వరుడిని ఆశ్వీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలోని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశ్వీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, దొడ్డా శ్రీనివాసరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, చల్లగుల్ల నరసింహారావు, వంగా నిరంజన్ గౌడ్, దోమ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** పల్లె దావఖానలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ,జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి క్షుణ్ణంగాఅడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధి గ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని, ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి,



పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద అధికారులు మెలుకవతో ఉండాలి : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క అధికారి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అందులో భాగంగా ప్రతి వాహనాన్ని ముమ్మాటికీ తనిఖీ చేసి చూడాలని అందులో మద్యం కానీ నగదు కానీ ఇతర ఏమైనా ఉంటే వెంటనే అటువంటి వాహనాలను సీల్ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పీ గౌతమ్ తెలిపారు . అందులో భాగంగా రాబోవు లోక్ సభ ఎన్నికలలో కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. చెక్ పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిస్టర్లనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఆయన తెలిపారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ లో ఏ వాహనం, నెంబరు, సమయం నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి



చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా చేపెట్టాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎలక్ట్రికల్ షాప్ ను ప్రారంభించిన దయాకర్ రెడ్డి







**ఖమ్మం సూర్య బ్యూరో :** నగరంలోని రోటరీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హవెల్స్ గెలాక్సీ ఎలక్ట్రికల్ షాప్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా టీఎస్జీవోస్ , ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, కోదాడలోని తమ్మర తదితర ప్రాంతాల్లో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడులు

### పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కోడి పందాల స్థావరంపై వియ్యం బంజర పోలీసులు దాడి చేశారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందుకున్న వియ్యం బంజర ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బందితో కోడిపందాలు నిర్వహిస్తున్న 8 మందిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నలుగురు పారిపోయారని వారి వద్ద నుండి రూ.4వేలు నగదు, రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారైన మరో నలుగురు వ్యక్తుల కోసం గాలిస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఎడ్వేదా కు 59 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** ప్రముఖ బహుళజాతి కంపెనీ ఎడ్వేదాకు స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన 59 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఈ నియామక ప్రక్రియలో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారని వారు తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్లో మొత్తంగా 276 మంది విద్యార్థులు పాల్గొనగా, 123 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్లో లో అర్హత సాధించారని, తదుపరి యాంత్రిక పరీక్షలో 59 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 297 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, ఇది తమకు ఎంతో గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ప్రముఖ ఈ లెర్నింగ్ కంపెనీ ఎడ్వేదా భారతీయ సాంకేతిక మండలి ఏఐసిటిఇ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుందని, ఐ.సి.టి. అకాడమీ వారి సహకారంతో తమ కళాశాలలో ఉద్యోగ నియామకాలు నిర్వహించడం తమకు సదవకాశమని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్కుమార్ తెలిపారు. బిజినెస్ డెవలప్మెంట్ ఇంటర్న్ ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయంగా 4.5 లక్షల నుండి 7.5 లక్షల వరకు అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్.ఆర్. బి. రాజేశ్వరీ, సి.యం.ఒ. రామ్కుమార్, టీమ్ లీడ్ అక్షయా, అన్వర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :**

మధిర నియోజకవర్గంలో శుక్రవారం మధిర కేవీఆర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోటా రాంబాబు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు.మొదటిగా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో తుడుం మంగయ్య కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వంకాయలపాటి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గురిజాల యేసు కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో కనకం ముత్తయ్య తండ్రి కనకం నాగయ్య అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించారు.

అనంతరం అదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం బాబు మనుమడు చిన్నారి గద్దం వివేక్ జ్వరం తో ఇటీవలే అకాల మరణం పొందగా వారి తల్లదండ్రులను పరామర్శించారు. చిన్నారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో బంధం తిరుపతిరావు, సతీష్, రాములు నాయక్, అహరోను, ఏలియేలు, ఏసుపాధం, మహేష్, మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,బూత్ అధ్యక్షుడు బట్టు బసవయ్ మూర్తి వీరయ్య, మెంబర్ పల్లెపొంగు రమేష్, మహ్మద్ ఖాసీం బాబు, పల్లెపొంగు నాగేంద్ర బాబు, పేరం గోపి, కోరట్ల నరసింహారావు, షేక్ అయిఫ్, బట్టు నాగరాజు పల్లెపొంగు నాగేశ్వర రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన బాలాజీ ఆలయం

**-నేటి నుండి ఈనెల 28 వరకు బ్రహ్మోత్సవాలు...**







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో ప్రసిద్ధ వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. నేటినుండి ఈనెల 28 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు మండల అధికారులు, దేవాలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ గోపురాలు, ప్రాంగణంలో ఉన్న విగ్రహాలకు రంగులు వేశారు. ఆలయం మొత్తం మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో సుందరంగా తయారు చేశారు. ఈనెల 23వ తేదీ శనివారం సాయంత్రం 5 గం లకు అంకురార్పణం ,యాగశాల ప్రవేశం, రక్షాబంధనం, చతుస్థానార్చన లతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 24వ తేదీ ధ్వజహారోహణం నిర్వహిస్తారు. 25వ తేదీ గజవాహన సేవ, అమ్మవార్లకు పల్లకి సేవ, ఎదురుకోళ్ల ఉత్సవం, రాత్రి 10 గంటలకు స్వామివారి తీరు కల్యాణ మహెూత్సవం నిర్వహిస్తారు. 26వ తేదీ బాల బోగ నివేదన, మూలమంత్ర హెూమములు, నిత్య పూర్ణాహుతి, ఉత్సవ బలి, 27వ తేదీ పారాయణయోధులు సుదర్శన ఇష్టి, బలిహరణము, 28 తేదీ మహా పూర్ణాహుతి, చక్రస్థానం, మహా కుంభప్రోక్షణ, పుష్పయాగం, దేవతోద్వాసన, శృంగార డోలోత్సవం అర్చక పండిత సత్కారం, నివేదన, తీర్థ ప్రసాద గోష్టిలతో బ్రహ్మోత్సవాలు పరి సమాప్తం అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆధ్యాత్మిక, సంగీత- సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో స్థానిక ఎస్సై చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# భద్రాచలంలో భారీ గా గంజాయి పట్టివేత







భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-బులెరో వాహనములో 67 కేజీల అక్రమ గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని భద్రాచలం పోలీసులు బ్రిడ్జి సెంటర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం పట్టుకొని అరెస్ట్ చేశారు. భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంజీవరావు అందించిన వివరాల ప్రకారం భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ నేపథ్యంలో రోజు వారీగా నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ చిత్తూరువైపునుండి బొలెరో వాహనం లో సుమారు 67 కేజీల అక్రమ గంజాయి రవాణా చేస్తున్న సిద్దిపేట కుచెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి,గంజాయిని బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన గంజాయి మార్కెట్ విలువ రూ 16 లక్షల 75 వేలుఉంటుందని అక్రమ గంజాయిని తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడుదాం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను సామ్రాజ్యవాద దోపిడీని అరికట్టాలని కోరుతూ భగత్ సింగ్ ఆశయాలకై నేటి విద్యార్థి యువత పోరాడాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా నాయకులు నోముల భానుచందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. భగత్సింగు రాజు గురు సుఖదేవ్ ఈ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వాడితో పోరాడి నునుగుమీసాల వయసులో ఉరితాడని చిరునవ్వుతో ముద్దాడి వీర మరణం పొందారని ఆయన అన్నారు. చిన్న వయసులోనే సామ్రాజ్యవాద దోపిడిని అంచనా వేసి సామ్రాజ్యవాద దోపిడిని ఎండగట్టండని పిలుపునిచ్చారని ఆయన అన్నారు. నేటి యువత విద్యార్థులు భగత్ సింగ్ రజ గురు సుఖదేవుల ఆశయాలతో పోరాడాలని ఈ నెల 23న గ్రామ గ్రామాన వర్ధంతి సభలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొనసాగుతున్న పోషణ పక్వాడ కార్యక్రమాలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని మర్రిగూడెం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాజలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రోస్కూల్ గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతిరోజు ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల రక్తహీనత రాదని, పెరటి కూరగాయలు ఆకుకూరల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కుమారి, రాధా, నర్సమ్మ, తిరుపతమ్మ, ఆయాలు రాజమ్మ, ఆశ, లక్ష్మీ కుమారి, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. ῤ

## ఈనెల 27 న పర్ణశాల హుండీ లెక్కింపు



దుమ్ముగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో స్వామివారి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం ఈనెల 27 న నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 న, పర్ణశాల, 28 న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయం భద్రాచలంలో హుండీ లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి..

దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్)- మండలంలో ఇటీవల జరుగుతున్న చోరీల దృష్ట్యా మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై కిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వేరే ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ క్రమంలోనే గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ కానీ,100 కు కానీ సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ దిశలోనే వ్యాపార దుకాణాల వద్ద, అపార్ట్మెంట్ల వద్ద, నివాసాలు అధికంగా ఉన్న కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల చోరీలు జరగకుండా అరికట్టవచ్చున్నారు. రాత్రి సమయాలలో ఎటువంటి అనుమానం వచ్చిన స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే పోలీస్ సిబ్బందితో గస్త్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.



# గూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం బార్ 2024, 25కు ఎన్నికలకు గాను జరిగిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిఆర్‌రెడ్డి కాలేజీలో లా విద్యను అభ్యసించారు. 1995లో తన గురువు సీనియర్ న్యాయవాది జీవి ప్రసాద్ వద్ద జూనియర్ న్యాయవాదుల ప్రాక్టీస్ ప్రారంభించారు. 29 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవంతో పలుమార్లు బార్ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ,అలాగే ఐ ఏ ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలో ఉన్నారు. నేడు మరల 2024- 25 కి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడ పట్ల పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, ఐఏఎల్ జిల్లా బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరిగిన నామినేషన్ల ఉపసంహరణల్లో భాగంగా తమ సమీప ప్రత్యర్థులు నామినేషన్ లు ఉపసపరిచిపోవడంతో ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు ,జాయింట్ సెక్రటరీగా ఎస్ ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ గా కరుణాకర్, క్రీడలు సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా దూదిపాల రవికుమార్ ,లైబ్రేరియన్ సెక్రటరీగా ఎండీ సాధిక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి గణేష్ బాబు ప్రకటించారు .ఈనెల 28న జరిగే బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ అంతరం లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు, ఎన్ వి రాజేష్, టి శ్రీమన్నారాయణ రెడ్డి అధ్యక్షులుగాను, ప్రధాన కార్యదర్శులుగా ఎంఎస్ ఆర్ రవిచంద్ర ,టి శ్రీనివాసరావులు, మహిళా ప్రతినిధులుగా ఎన్ ప్రతిభ ,ఎండి షహనాజ్ పర్వీన్ పోటీలో నిలిచారు.

## డిగ్రీ ఫస్ట్ ఇయర్ అభ్యర్థులకు దరఖాస్తుల ఆహ్వానం

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) - తెలంగాణలో డిగ్రీ కళాశాలలకు అర్హులైన పురుషులు, మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఓ ప్రకటనలో వెల్లడించారు. శు క్రవారం పిఓ కార్యాలయములో డిగ్రీ విద్యకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరమునకు గాను తెలంగాణలోని డిగ్రీ కళాశాలకు పురుషులు, మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కల్పించుటకు, గురుకులాల కార్యదర్శి హైదరాబాద్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని గురుకుల డిగ్రీ కళాశాలలు మణుగూరు(పురుషులు )కొత్తగూడెం(మహిళలు) దమ్మపేట పివి ప్రాజెక్టు (మహిళలు) ఖమ్మం (మహిళలు) కళాశాలలో చేరుటకు ఆసక్తిగల అభ్యర్థులు ఈ విద్యా సంవత్సరం ఇంటర్ మే 2023-24 పరీక్షకు హాజరుగు విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరంనకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి రూ 1,లక్ష 50వేలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ 2లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలని ఇంటర్ విద్యార్హతలో తప్పనిసరిగా 40% మార్కులు పొంది ఉండాలని, అభ్యర్థులు దరఖాస్తులు డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యూ.టీజీ డబ్ల్యు గురుకులం డాట్ తెలంగాణ డాట్ ఇన్ వెబ్సైటును సంప్రదించాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి తమ దరఖాస్తుల స్వీకరించు ఆఖరి తేదీ ఏప్రిల్ 12 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్ 28న నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమికి వేంకటేశ్వర రాజు, రీజినల్ కోర్డినేటర్, ఖమ్మం రీజియన్, కే.నరేందర్ ఏఓ,ఆర్సి,ఓ బి,కృష్ణ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ఏ ఓ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , జి,స్వప్న(మణుగూరు), బి.రాజేశ్వరి(కొత్తగూడెం), రోజా(ఆర్డీ సి దమ్మపేట), కే, మానస(ఖమ్మం) తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులు విద్యతో పాటు యోగ విద్యలోను మేటి



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల విద్యార్థులు బెంగళూరు రాజాజినగర్ కేంద్రంగా ఆన్లైన్ వేదికగా శివజ్యోతి యోగాకేంద్రం 13వ యోగోత్సవ్ 2024 జనవరి 26,27,28 తేదీలలో నిర్వహించారు. ఈ యోగోత్సవ్ లో త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి బహుమతులు కైవసం చేసుకున్నారు. వీరిని పాఠశాల డైరెక్టర్ డా.గొల్లపూడి వీరేంద్రచౌదరి అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, యోగా గురువు గమలాపురం సత్యనారాయణను పాల్గొన్నారు.

## పోలీస్ ప్రసాద్ కి సన్మానం



భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- సఖిజాతీయ మహిళా సంస్థ ఆధ్వర్యంలోఅభ్యుదయ గిరిజన భవనం లోఅంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా, అతిధిగా విచ్చేసిన పోలీస్ ప్రసాద్ తన గళం చేత మహిళగురించి చక్కని పద్యాలు ఆలపించారు.సృష్టికి మూలం మహిళా అని చెల్లిగా,తల్లి గా అనురాగ వల్లిగా, ఆదిపరాశక్తిగాకొలుస్తామని, యత్ర నార్యాస్తూపూజ్యంతే, రమంతే తత్ర దేవతః అని కొనియాడారు. అనంతరం మహిళలు పోలీస్ ప్రసాద్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీవో మంగతార సూచించారు. శుక్రవారం టేకులపల్లి, బేతంపూడి పంచాయతీలోని వెంకటయ్య తండా, సులానగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం ను ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటి నుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మంగతార మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె అనురాధ, కే సక్కుబాయి, యశోదమ్మ, నిర్మల, లక్ష్మి, ఖలీదా బేగం, స్వరాజ్యలక్ష్మి, విజయ కుమారి, అంగన్వాడి టీచర్స్ సుగుణ, లలిత, కుమారి, స్వరూప రాణి, అరుణ, వెంకట నరసమ్మ, సులానగర్ సెక్టర్ అంగన్వాడీ టీచర్స్ గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం

**-కాంగ్రెస్ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - మే లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జెండా ఎగురవేస్తామని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధీమా వ్యక్తంచేశారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో మూడు జనరల్ అసెంబ్లీ స్థానాల్లో అగ్రవర్ణాల వారే గెలుపొందారని..అన్ని పార్టీలు అగ్రవర్ణాల వారికే టికెట్లు కేటాయిస్తున్నారని ఒక్క బీఎస్పీ మాత్రమే జనరల్ స్థానాల్లో బీసీ,ఎస్సీలకు టికెట్లు కేటాయించిందని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భర్త రాజకీయాల్లో ఉంటే భార్యకు, అన్న మంత్రిగా ఉంటే తమ్ముడికి టికెట్, తండ్రి మంత్రిగా ఉంటే తనయుడికి టికెట్ కోసం చేస్తున్న ప్రయత్నాలను బహుజన సమాజం గమనించాలన్నారు. మనం ఉంటున్నది రాచరికంలో కాదని ప్రజాస్వామ్యం అని కులాలు, మతాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కానీ అందుకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినా ఇంకా కుటుంబ పాలన కొనసాగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీకే నష్టమని జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే బీఎస్పీతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, కొండ విజయ్ భాస్కర్, నన్ను, తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ నీయంత పాలనకు చరమగీతం పాడాలి

**–ఈసం నరసింహారావు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – భారతదేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రామరాజ్యం పేరుతో రాక్షస నియంత పాలనచేస్తున్నాడని రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో బిజెపి పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం అండతో ఈడి, ఏసీబీ, సంస్థలను అధికారానికి వాడుకుంటూ నీతి నిజాయితీగా ప్రభుత్వాలను కొనసాగిస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులపై దాడులను చేస్తున్నారన్నారు. ప్రజల మద్దతు పొందలేక కొన్ని రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ముఖ్యమంత్రిలను ఆర్థిక లావాదేవీల కేసులలో ఇరికించి ప్రజలలో వారు అవినీతిపరులు అని ముద్రవేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.



కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం అప్రాజస్వామికం అన్నారు. గతంలో ఝార?ండ్ ముఖ్యమంత్రి శిబు సోరెన్ నీ కూడా అరెస్టు చేసి బెదిరింపులకు పాల్పడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను ఆపివేసి ప్రచారానికి పోకుండా అడ్డుకుంటుందన్నారు. ఎన్ని కేసులు పెట్టినప్పటికీ ఢిల్లీలో, జార?ండ్లో తెలంగాణలో బిజెపికి మనుగడ సాధ్యం కాదన్నారు. అవినీతిపరులపై దాడులు చేస్తున్న ఈ, డి, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు చేసినటువంటి ఆర్థిక దోపిడి దుర్మార్గాలు ఆర్థిక అరాచకం ప్రాజెక్టుల పేరుతో దోపిడీ ప్రభుత్వ భూముల దోపిడి ప్రభుత్వ ఆస్తులు మొత్తం కొల్లగొట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించారని, ఇన్ని సంవత్సరాల నుండి వీళ్ళపై ఈడి ఎందుకు ప్రయోగించలేదో తెలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రాక్షస పాలన కు రోజులు దగ్గర పడ్డాయని, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.

## వీధిలైట్లు పెట్టించిన కౌన్సిలర్ పత్తి స్వప్న.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో వీధి లైట్ల సమస్య ఉన్న విషయాన్ని 19 వ వార్డ్ కౌన్సిలర్ పత్తి స్వప్న ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో తెలియ పరిచారు. సానుకూలంగా స్పందించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు 19వ వార్డుకు వీధి లైట్లను పంపించారు. దీంతో శుక్రవారం కౌన్సిలర్ పత్తి స్వప్న వార్డ్ లో దగ్గర వుండి వీధిలైట్లు లేని స్తంభాలకు మున్సిపల్ సిబ్బందితో లైట్లును ఏర్పాటు చేశారు. వార్డ్ సమస్యల పై స్పందించి వీధిదీపాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుకు ఈ సందర్భంగా పత్తి స్వప్న ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సు - ఎంపీడీవో



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గొల్లగూడెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు ఎంపీడీవో వరప్రసాద్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో హామీ ఇచ్చిన ఆరోగ్యారెంటీలలో రైతు భరోసా కార్యక్రమంలో భాగం రూ 12 వేలకు స్కీముకు ప్రమాణికంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు 2022–23 సంవత్సరంలో చేసిన పని దినాలు 70, 85 ,90, రోజుల్లో పూర్తి చేసి నవారు వంద రోజులు పూర్తిగా చేసిన వారికి ఈ పథకం వర్తించే విధంగా ప్రభుత్వం ప్రమాణికంగా తీసుకుంటుంటే, వంద రోజులకి అతి దగ్గరలో చేసిన వారు నష్టపోతారని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పని పూర్తి చేసుకోవాలని ఈ అవగాహన సదస్సులో తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సీతారామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్గంపాడు లో మన ఇసుక వాహనం ప్రారంభం

బూర్గంపాడు,సూర్య(మేజర్న్యూస్)–మండల కేంద్రమైన బూర్గంపాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన ఇసుక వాహనాన్ని తహశీల్దార్ ముజాహిద్ ప్రారంభించి ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానంతో ఇసుక ఇకపై చౌకధరకు లభిస్తుందన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అనే అధునాతన సాఫ్ట్ వేర్ రూపొందించడంతో ఆన్లైన్ బుకింగ్ ఇసుక విక్రయాలు జరుగుతాయన్నారు. ఇప్పటికే సోంపల్లిలో మన ఇసుక వాహనం ప్రారంభించామని, అలాగే బూర్గంపాడులో కూడా ఈ మన ఇసుక వాహనంతో ఇసుక విక్రయాలు ఆన్లైన్ బుకింగ్ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ఈ ఇసుక విక్రయాలు ఉంటాయని, నిర్దేశించిన సమయం దాటితే ఇసుక విక్రయాలు జరపకూడదన్నారు. ఇసుక అవసరమైన వారికి విక్రయిస్తే చెల్లింపులు సైతం ఆన్లైన్ ద్వారానే జరుగుతాయని, ఇసుక రీచ్ వద్ద ప్రభుత్వం నియమించిన వ్యక్తిని ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సమ్మయ్య, ఆర్ ఐలు ముత్తయ్య, నర్సింహారావు, ఎస్ఆర్వో యోగేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## తిప్పన సిద్ధులను టీజేఎస్ పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కమిటీ.



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– టీజేఎస్ పార్టీలోకి భద్రాచలం తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్న భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో టిజేస్ పార్టీ చేరారు. ఈ సందర్భంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పక్షాన సిద్ధులుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ జిల్లా నాయకత్వాన్ని పరిచయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా తిప్పన సిద్ధులు మాట్లాడుతూ తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన పార్టీ అని పార్టీ లక్ష్యసాధన ప్రగతి, జనం,.అవినీతి అంతం,సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం చిత్తశుద్ధిగా పోరాడిన పార్టీ అని ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పనిచేయడానికి ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులు ముందుకు వస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ జన సమితి పార్టీని నియోజకవర్గాలలో మండలాలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బరగడ దేవదానం, పగడాల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం నిరుద్యోగుల విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా తెలంగాణ జన సమితి పార్టీ ముందుండి పనిచేస్తుందని జన సమితి పార్టీలో మేధావులు ఉద్యమకారులు అన్ని వర్గాల ప్రజలు పార్టీ ఆదరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు భద్రాచలం పట్టణ పుర ప్రముఖులు తిప్పన సిద్ధులుకి వారు స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్కే నభి సాహెబ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు మూల నాగిరెడ్డి, పుల్లయ్య, రవి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – సీఎం రేవంత్ ని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

## సిఎస్ఐ చర్చికి గోడ గడియారం వితరణ

ఆళ్ళపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని సిఎస్ఐ దక్షిణ ఇండియా సంఘం చర్చిలో ఆళ్ళపల్లి గ్రామానికి చెందిన విశ్వవాణి పాస్టర్ రెవరెండ్ గాడుదుల సాల్మన్ రాజ్ కమల, మార్తమ్మ బాబు దంపతుల ఆధ్వర్యంలో రూ 20 వేల విలువ కలిగిన అలారం గోడగడియారాన్ని శు క్రవారం స్థానిక పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి ఏసుపాదానికి సుగంధ మనిలకు, ఫాస్ట్ ట్రాక్ సెక్రెటరీ మలిపిది కన్నయ్య, ట్రెజరర్ నిట్ట ప్రవీణ్ గ్రామ పెద్దలు ముకుందరావు స్వామిదాస్, శేఖర్ సమక్షంలో అందజేయడం జరిగిందని సంఘ నాయకులు కరకపల్లి సుధాకర్ చిరంజీవి దాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు గంటకు అనునిత్యం సమయాన్ని తెలియజేస్తూ అలారం మ్రోగే గోడ గడియారాన్ని సీఎస్ఐ చర్చికి అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ పాస్టర్ మలిపెద్ది ప్రభాకర్, గాడుదల బాబు ప్రసాద్ జ్ఞానానందం కరకపల్లి చంటి, పరమ శ్రీను, మహిళా సంఘస్తులు మమత, సునీత, సుజాత, మణెమ్మ, కౌసల్య, బాయమ్మ, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# షహబాష్ ఎస్సై ప్రవీణ్ గారూ.....

**- మీ ధైర్య, సాహసాలు, సమయస్పూర్తి ఆదర్శనీయం**
**- గ్యాస్‌సిలిండర్ లీక్‌తో మంటలు చెలరేగిన చల్లర్చిన వైనం**
**- ఎస్సై ధైర్య సాహసాలను అభినందించిన తండ ప్రజలు**




కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - ధైర్య సాహసాలను ప్రదర్శించిన చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్‌కుమార్ చూపిన సమయ స్పూర్తి వలన ప్రజల ఆస్థులు కాపాడటం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా... ఉన్నాయి చుంచుపల్లి మండలపరిధిలోని తండాలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి కూలీ పనుల కోసం వలస వచ్చిన కూలీలు భూక్యా మంగ్యా ఇంటో నివాసముంటున్నారు. ప్రతిరోజు మాదిరిగానే రాత్రి సమయంలో ఇంటికి వచ్చిన అనంతరం గ్యాస్‌పై వంటలు చేసుకుంటుండగా గురువారం రాత్రి 9 గంటల సమయంలో గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. దీంతో వంట చేసుకునే వారు భయభ్రాంతులకు గురై ఏమి చేయాలో అర్థం కాక బయటకు పరుగులు తీశారు. ఈ క్రమంలోనే 101, 112 నెంబర్లకు స్థానికులు ఫోన్ చేసినప్పటికి స్పందన లేకపోయింది. అలాగే 100 నెంబర్‌కు ఫోన్ చేయగా చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్‌కుమార్ హుటహుటీన సంఘటన స్తలానికి చేరుకొని పరిస్థితిని గమనించిన ఆయన ఒకవైపు మంటలు చెలరేగుతున్నప్పటికి ధైర్యం చేసి గ్యాస్ సిలిండర్‌కు ఉన్న ఆఫ్ ఆన్ స్విచ్‌ను పొడవాటి కర్రతో సమయస్పూర్తిని ఉపయోగించి ఆఫ్ చేయగలిగారు దీంతో చెలరేగిన మంటలు ఒక్కసారిగా ఆగిపోయాయి. ఈ సంఘటనలో



ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్తానికులు చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వారు ఊపిరిపీల్చుకుని ఎస్సై గడ్డం ప్రవీణ్‌ను అభినందిస్తూ ప్రశంసించారు. ఇలాంటి సంఘటనలపై యువత ఎంతైనా అవగాహన కలిగి ఉండటం అవసరముందని ఎస్సై ప్రవీణ్‌కుమార్ యువతకు సూచించారు. ఇదిలా ఉండగా ఈ నెల 18న ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు వ్రాయడానికి చంద్రుగొండ మండలానికి చెందిన దూలపల్లి శివలింగరాజు అనే విద్యార్థి హాల్‌టిక్కెట్‌లో ఉన్న బుడిదగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్ వద్దకు చేరుకోవాల్సి ఉండగా చుంచుపల్లిలోని జెబిఎస్ హైస్కూల్ వద్దకు వెళ్లాడు. 5 నిమిషాల ముందుగా పరీక్షహాల్ వద్ద చేరుకోవాల్సి ఉంటుందనే నిబంధన ఉండటంతో సదరు విద్యార్థి ఆ పరీక్షహాల్‌కు అనుమతించలేదు. దీనిని గమనించిన ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆ విద్యార్థి చేతిలోని హాల్‌టిక్కెట్ చూసి తన పోలీసు వాహనంలో ఎక్కించుకొని బుడిదగడ్డ హైస్కూల్‌కు 2 నిమిషాల ముందుగా చేర్పించి పరీక్ష వ్రాయించిన విషయం పాఠకులకు విధితమే ఇలా తనకంటూ ఎలాంటి స్వార్థం లేకుండా తన దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించడంలో అందరికంటే అగ్రభాగన నిలుస్తున్నారు. గ్యాస్ సిలిండర్ లీక్ అయిన సంఘటనతో తండా వాసులను ఆందోళనకు గురికానివ్వకుండా మంటలను ఆర్పి తనదైన శైలీలో యువతకు హితబోధ చేయడం అందరిని ఆశ్చర్యచకితులను చేశారు.

## లోక్‌సభ ఎన్నికలపై జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - లోక్ సభ ఎన్నికలు-2024 నకు సంబందించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డా.ప్రియంక జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ లో జిల్లా సహకార అధికారి కన్వీనర్ గా ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు మెంబర్లుగా ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పత్రాలు, ఆధారాలు లేకుండా రూ.50,000/- కన్నా ఎక్కువ నగదును అలాగే రూ.10,000/- కన్నా ఎక్కువ విలువ చేయు వస్తు సామాగ్రులను తీసుకుని ప్రయాణించవద్దని తెలిపారు. ఒకవేళ అలా జరిగితే అట్టి నగదును ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోలీస్ వారు ఎన్నికల నిబంధనల మేరకు సీజ్ చేస్తారని, అట్టి సీజ్ చేయబడిన నగదు విడుదల కొరకు సరైన పత్రాలు, ఆధారాలతో జిల్లా సహకార అధికారి కార్యాలయం, ఎస్1 బ్లాక్, సెకండ్ ఫ్లోర్, జిల్లా సమీకృత అధికారుల కార్యాలయం, జిల్లా గ్రీవెన్స్ కమిటీ వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు. వారు పరిశీలన జరిపి అట్టి నగదు ఎన్నికలకు సంబందించిన నగదు కాదని నిర్ధారించిన తదుపరి విడుదల చేస్తారని తెలిపారు. ఈ విషయమై ఏవేని ఫిర్యాదులు ఉన్నచో మొబైల్ నెం.9100115679 నకు కాల్ చేసి కమిటీ కన్వీనర్‌ను సంప్రదించవలసినదిగా తెలిపారు.

## మాటల మనిషి కాదు... చేతల మనిషి అని నిరూపించిన ఎంపీఓ

**- ఆదివాసీ గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి.**
**-ఉమేష్ చంద్ర నగర్‌కు తాగునీరు అందించిన ఎంపీఓ.**
**- ఎంపీఓకి కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్.**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - పినపాక మండలంలో గల ఎనిమిది వలస ఆదివాసి గ్రామాలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల ఉమేష్ చంద్ర నగర్ వలస ఆదివాసి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పర్యటించారు. గత 15 సంవత్సరాలుగా నెలకొని ఉన్న తాగునీటి సమస్యను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ ద్వారా తెలుసుకున్న ఆయన ఆ ప్రాంతానికి అనేకమార్లు వెళ్లి వారికి తాగునీరు అందించారు. అక్కడ వారు స్వయంగా ఏర్పాటు చేసుకున్న బాలల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను స్వయంగా అందజేశారు. అంగన్వాడి నుండి పౌష్టికాహారం అందేలా చర్యలు చేపడతామని ప్రతినెల అందేలా చూస్తామని తెలియజేశారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కనీసం విద్యుత్ దీపాలు కూడా లేకపోవడంతో రెండు సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. బ్లీచింగ్ పనులు సైతం ప్రతిరోజు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై స్పందించిన అధికారి ఇంతవరకు ఎవరూ లేరని సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చి సమస్యలు నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నానని ఇటువంటి అధికారి మండలంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. సుమారు 5 కిలోమీటర్లు నడిచి గ్రామాలు చేరుకొని సమస్యలు వింటూ... మాటల ఆఫీసర్ కాదు చేతల ఆఫీసర్ అని నిరూపించుకున్నారు. ఎంపీఓ కి కృతజ్ఞతలు తెలిపారు. పిట్టతోగు గ్రామంలో సైతం సమస్యను పరిష్కరిస్తామని ఎంపీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, గ్రామ పెద్ద రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలి






**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్) - రాబోయే పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని లక్ష్మీదేవిపల్లి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఈ ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పి సతీష్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ట్రైనీ ఐపిఎస్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.